రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నేడు ఎదులాబాద్‌కు కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి రాక

### -రైతుసదస్సులో పాల్గొననున్న మంత్రి

**ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌కు గురువారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల, బొగ్గు, గనులశాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేశ్ జ్యోతి విచ్చేస్తున్నారని బిజెపి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు తెలిపారు. సాయంత్రం 5 గ ంటలకు కేంద్రమంత్రి ఎదులాబాద్‌కు చేరుకొని శ్రీగోదారంగమన్నార్‌నాయకస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు. అనంతరం స్థానిక గంగపుత్ర ఫంక్షన్‌హాలులో జరిగే రైతుసదస్సు లో మంత్రి పాల్గొంటారని వ్యవసాయంపై రైతుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారని పేర్కొన్నారు. వ్యవసాయాధికారులు, రైతులు, పాడి, పౌల్ట్రీ, చేనేత, మత్స్య పరిశ్రమల రంగాలకు చెందిన కార్మికులు పాల్గొంటారని తెలిపారు. మొదటిసారి ఘట్‌కేసర్ మండలానికి కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జ్యోతి విచ్చేస్తున్నందున ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశామని బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, మున్సిపల్ నాయకులు, వివిధ మోర్చల భాద్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రవీణ్‌రావు కోరారు.

## భూకైలాస్‌లో పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పి కోటిరెడ్డి

**తాండూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :** తాండూరు మండలం అంతారం తాండాలో వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పూజలు నిర్వహించారు. బుదవారం కుటుంబ సమేతంగా దేవాలయంలో జోతిర్లింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎస్పీకి స్వాగతం పలికి.. ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఘనంగా సన్మానించారు.



భూకైలాస్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ.

## సర్వాంగ సుందరంగా ముస్తాబైన కలెక్టరేట్

### - నేడే రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టరేట్ సిఎం చేతుల మీదుగా ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

రంగారెడ్డి జిల్లా నూతన సమీకృత కార్యాలయ భవన సముదాయం గురువారం మద్యాహ్నం 12:30గంటలకు ముఖ్యమంత్రి కేసిఆర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు.ప్రారంభానికి కార్యాలయం సర్వాంగ సుంధరంగా ముస్తాబైయింది.జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు.ఐదు రోజుల నుండి మంత్రులు సభితారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు పలుమార్లు సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్ర సిఎం కేసిఆర్ కొంగరకలాన్‌లో నిర్మించిన నూతన కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకొని ముందుగా నూతన కలెక్టర్ కార్యలయాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.అక్కడి నుండి కలెక్టర్ కార్యాలయం పక్కనే ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు చేరుకొని ప్రసంగిస్తారు.ఈ కార్యాలయ భవనాన్ని 40ఎకరాల్లో రూ.58 కోట్లుతో ఆదునిక హంగులతో నిర్మించారు.సిఎం పర్యటన సందర్భంగా సుమారు 2000మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ప్రారంభానికి ముస్తాబవుతున్న రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం

## మేడ్చల్ నియోజకవర్గంలో

# టీఆర్ఎస్‌కు దెబ్బ పడనుందా ?

**మేడ్చల్, ఆగస్టు 24. ప్రభాతవార్త :**

మేడ్చల్ నియోజకవర్గంలో అధికార టీఆర్ఎస్ పార్టీకి దెబ్బ పడనుందా అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇటీవల మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్‌కేసర్ మండలంలో ఆ మండల ఎంపిపి వై సుదర్శన్‌రెడ్డి రాజీనామా చేసిన సంఘతితెలిసిందే. అదే కోవలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ హరికృష్ణ యాదవ్ కూడ బుధవారం తన పదవికి రాజీనామా చేశాడు. నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విదంగా వివిద పార్టీల నుండిటీఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకులు చేరి అధికార పార్టీని మేడ్చల్‌లో కంచుకోటగా మార్చారు.కాగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన నాటి నుండి ఇప్పటి వరకు ఎంతో మంది టిడిపి, కాంగ్రెస్‌పార్టీలో నుండి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హయంలో పార్టీలో చేరగా, ప్రస్తుత మంత్రి మల్లారెడ్డి సమక్ష్యంలో కూడ ఎంతో మంది చేరారు. కాని అధికారంలో ఉన్న పార్టి నుండిఇతర పార్టీలోకి వెళ్లిన వారు ఇంతవరకు ఎవరు లేరని చెప్పుకోవచ్చు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న మల్లారెడ్డి సమక్ష్యంలో ముఖ్యంగా అప్పట్లో ఆయన టిడిపి పార్టీలో ఉన్నప్పుడు ఆయన అనుచరవర్గమైన కీలక నాయకులు ఆయన వెన్నంటే ఉన్నారు. మంత్రి మల్లారెడ్డి మంత్రి పదవి చేపట్టిన అనంతరం తన వెన్నంటి ఉన్న వారిలో కొంతమందికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆర్థికంగా బాగా ఉన్న వారికే ప్రాముఖ్యత కల్పిస్తూ విగతా వారిని చులకన చేస్తున్నారనె విమర్శలు ఉన్నాయి. ఎంపీగా ఉన్నప్పటి కంటే మంత్రి అయిన అనంతరం స్వంత వారిని, అత్యంత సన్నిహితులుగా ఉన్నామనుకునే వారిని ఆయన దూరం పెట్టారు. ముఖ్యంగా డబ్బున్న వారికే ప్రాధాన్యత ఇస్తూ పదవులు కట్టబెడితే కీలకనాయకులుగా ఉండి సీనియర్లుగా మంత్రి వెన్నంటి ఉన్న లాభమేమి లేదని లోలోపల ఎంతో మంది మదన పడుతున్నట్లు తెలుస్తుంది. ఆయన వద్దకు ఏదైన పని మీద వెళితే ఆ పని చేయడం పక్కన పెట్టి వెళ్లిన వారిని కించపరుస్తూ, వారితో సంబందం లేని మాటలు, జోకులుబెబుతూ ఫోటోలు దిగి వెళ్లిపోవాలనె విమర్శలు కూడ ఉన్నాయి. ఆయన వెంట తిరుతున్న నాయకుల్లోకూడ మంత్రి తమకు ఏ పనులు చేయడం లేదని, కేవలం మంత్రి వెంట ఉన్నామనె దోరనిలోనాయకులు మదన పడుతున్నారని బహిరంగంగానె చర్చించుకుంటున్నారు. ఆయనకు అత్యంతసన్నిహితులుగా ఉన్న జిల్లా రైతుబందు అధ్యక్షుడు నందారెడ్డి, ఘట్‌కేసర్ మాజీ జడ్పిటిసిసంజీవరెడ్డి, ఫిర్యాదిగూడ టీఆర్ఎస్ అధ్యక్షుడు దర్గ దయాకర్‌రెడ్డితో పాటు ఆయా మండలాల్లో పలువురు నాయకులు సైతం తిరుగుబాటు బావుటా ఎగురవేసి బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు.వీరే కాకుండా గతంలో ఆయన ఎంపీగా ఉన్న సమయంలో మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు,మాజీ ఎంపిటిలు, సర్పంచ్‌లతో పాటు ముఖ్యనేతలు ఆయన గెలుపుకోసం కృషి చేసిన వారిని కూడ పట్టించుకోవడం లేదని మదన పడుతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం పదవిలోఉన్న పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తమకు ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో పని చేయలేకపోతున్నామని బాధను చెప్పుకోవడానికి వెళ్లినవారిని మంత్రి విమర్శించారని, దీంతో పార్టి నుండి కొంతమంది జంప్ కానున్నట్లు విశ్వసనీయ సమాచారం.కాగా మంత్రి మాత్రం తనకు అత్యంత సన్నిహితులకే అవకాశం కల్పించి సీనియర్లను,పార్టీలో కీలకంగా ఉన్నవారిని, ఉద్యమకార్లను మాత్రం పట్టించుకోవడం లేదనె విమర్శలు ఉన్నవి. ఇంతే కాకుండ మాజి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వర్గీయులను మంత్రి పక్కనపెట్టి, వారికిఎలాంటి గౌరవం కాని, పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదనె విమర్శలు కూడ ఉన్నాయి.సాక్ష్యాత్తు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఫోటోను ప్లెక్సీలో పెట్టకుండా అడ్డుకుంటున్నారని సుధీర్‌రెడ్డేపలుమార్లు విమర్శలు గుప్పించిన సంగతి కూడ తెలిసిందే. ఈ పరిణామంలో టీఆర్ఎస్‌కు చెందిన కొందరు పార్టీ మారె అవకాశాలు ఉన్నాయని, దీంతో అధికార పార్టీకి దెబ్బపడనుండా అనె చర్చలు సాగుతున్నాయి. ఈ తంతే కొనసాగకుండ మంత్రి ప్రత్యేక చర్యలు చేపట్టి పార్టీబలోపేతానికి సీనియర్లను, ఉద్యమకార్లను, మాజీలను ఒక్కతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామం చిన్నది..అందిన నిధులు అధికం

-నాగిశెట్టిపల్లి కొత్త గ్రామ పంచాయతీ కావటం గ్రామ ప్రజల అదృష్టం
-రాష్ట్రంలోనే ఆదర్శం కానున్న వైనం
-రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి
-3.76కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం
-సిఎం కెసిఆర్ దత్తతతోనే అందిన అధిక నిధులు



నాగిశెట్టిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి, డిసిఎఎస్ వైస్‌చైర్మన్, సర్పంచు,ఎంపిటిసి, వైస్‌చైర్మన్,ఇన్‌చార్జి ఎంపిడిఓ, అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనే నాగిశెట్టిపల్లి గ్రామం కొత్త గ్రామపంచాయతీగ ఏర్పాటు కావటం, సిఎం కెసిఆర్ దత్తత అనుబంధ గ్రామం కావటంతోనూ నాగిశెట్టిపల్లి గ్రామానికి అత్యధిక నిధులు 3కోట్ల76లక్షల రూపాయలు అంది పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవటం జరిగిందని, రాష్ట్రంలోనే ఈ గ్రామం ఆదర్శంగా నిలవనుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. గ్రామం చిన్నది.. అందిన నిధులు అధికం, అభివృద్ధి పనులు జరగటం గ్రామ ప్రజలు అదృష్టమని, గ్రామ సర్పంచు కృపాకర్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డిల కృషిని మంత్రి అభినందించారు. బుధవారం మూడు చింతలపల్లి మండలంలోని నాగిశెట్టిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచు కృపాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. నాగిశెట్టిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని (ఆర్‌జిఎస్‌ఎ నిధులు 20లక్షల రూపాయలతో నిర్మించిన) మంత్రి విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. దీంతో పాటు గ్రామ పరిధిలో పలు సిసి రోడ్లను, బిటి రోడ్డును, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను, వైకుంఠదామాన్ని ఆయన ప్రారంభించారు. అదే విధంగ మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మండలానికి ఉచిత పరామపద వాహనం (వైకుంఠ రథం)ను ఏర్పాటు చేసి నాగిశెట్టిపల్లి గ్రామంలో మంత్రి మల్లారెడ్డి మండల ప్రజల కోసం ఏర్పాటు చేసి ప్రారంభించారు. దీనికి ముందుగా నాగిశెట్టిపల్లి గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని, శివాలయాన్ని సందర్శించి మంత్రి పూజలు చేశారు. నాగిశెట్టిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి ఆ తరువాత జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలోనే అనుబంధ గ్రామాలను కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయటం జరిగిందని, దీనిలో భాగంగానే నాగిశెట్టిపల్లి గ్రామానికి నిధులు అందజేసి పలు అభివృద్ధి పనులు చేపట్టటం జరిగిందన్నారు. రాష్ట్రంలో సుమారు 12,700 గ్రామపంచాయతీలు ఉన్నట్లు, చిన్న గ్రామపంచాయతీల్లో పరిశీలిస్తే ఈ గ్రామం ఆదర్శం కానుందన్నారు. సిఎం కెసిఆర్ గతంలో కేశవరం గ్రామపంచాయతీని దత్తత తీసుకోవటం, దానికి నాగిశెట్టిపల్లి గ్రామం నాడు అనుబంధ గ్రామంగా ఉండటం, ఆ తరువాత నాగిశెట్టిపల్లి కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటు కావటం నిధులు అందటం, అభివృద్ధి పనులు జరగటం గ్రామ ప్రజలు అదృష్టమని మంత్రి అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగ పలు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, అభివృద్ధిలోనూ ముందంజలో ఉన్నట్లు వివరించారు. 24గంటల విద్యుత్, ఆసరాఫింఛన్లు, రైతుబంధు,రైతుభీమా, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, మిషన్‌భగీరథ ద్వారా త్రాగునీరు అందుతున్నట్లు, పలు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గ్రామంలో 6మందికి దళితబంధు పథకం కూడ అందినట్లు మంత్రి మల్లారెడ్డి వివరించారు. టిఆర్ఎస్ మీదనే, కెసిఆర్ మీదనే తెలంగాణ ప్రజలకు నమ్మకం ఉందని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉంటే బిజెపి మాత్రం హిందూ,ముస్లీంల గొడవలను తెస్తుందని, తెలంగాణ మాదిరిగా 19బిజెపి పాలిత రాష్ట్రాలో సంక్షేమ పథకాలు లేవని వారి తీరును మంత్రి మల్లారెడ్డి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వి.మురళీగౌడ్, గ్రామ సర్పంచు కృపాకర్‌రెడ్డి, ఎంపిటిసిసభ్యులు జి.హన్మంత్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, పిఆర్ అధికారులు, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచు,వార్డుసభ్యులు,కోఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పలువురు సర్పంచులు జామ్ రవి, సింగం అంజనేయులు, హరిమోహన్‌డ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అనురాధరవీందర్‌రెడ్డి, ఇస్తారి, ఎంపిటిసిలు పి.నాగరాజు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, జిల్లా, మండల రైతుబంధు నాయకులు ఎన్.విష్ణుగౌడ్, కె.కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, పలువురు నాయకులు, అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంప్రదాయం

# అమ్మవార్ల బోనాల జాతర



బోనాల ఊరేగింపులో మహిళలు, భక్తులు

**కొత్తూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ జడల మైసమ్మ, పోచమ్మ బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా గ్రామంలోని ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులతో బోనం నెత్తిన ఎత్తుకుని అలంకరించిన తొట్టెలతో శివసత్తుల పూనకాలు, విన్యాసాలతో యువకుల ఆనందాల ఆటలతో అమ్మవార్లకు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తూర్ మండలం ఎంపీపీ పిన్నింటి హరితమధుసూదన్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలిచే బోనాల ఉత్సవాలను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ప్రత్యేక సంస్కృతిఇని చాటే బోనాల పండుగ తెలంగాణ జీవన వైవిద్యానికి, ప్రకృతి ఆఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో అత్యంత వైభవంగా నిర్వహించే పండుగ బోనాల పండుగ అని తెలిపారు. అదేవిధంగా ఈసంవత్సరం కూడా గ్రామంలో అమ్మవార్లకు బోనాలు సమర్పించి ముక్కుబడులు చెల్లించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాల ప్రతీక బోనాల పండుగ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలిచే బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. బోనాల జాతర సందర్భంగా మండల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు.

## నమ్మించి...వంచించాడు

### -మెటీరియల్ సప్లైయర్ నెత్తిన కుచ్చుటోపి
### -సుమారు రూ.62లక్షలు ఎగవేత
### -చేగూరులో ఘరనా మోసం

**నందిగామ ఆగస్టు24,ప్రభాతవార్త :**

ఒడ్డు దాటెవరకు ఓడమల్లన్న ...ఒడ్డు దాటాక బోడి మల్లన్న చంధంగా చేగూరులో ఓ సంఘటన చోటు చేసుకుంది.ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనపై బాధితుల కథనం ప్రకారం...నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చెందిన వడ్డె శ్రీను గృహ నిర్మాణాలకు,పరిశ్రమలు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు గణేట్ రాయి,ఇటుక,ఇసుక,డస్ట్,డ్రైనేజీ పైపులను, మేస్త్రీలను సప్లై చేస్తూ జీవనం గడపుతున్నాడు.ఇదే తరహాలో నందిగామ మండలం చేగూరు శివారు కుంటంలో 220/132/33 కే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వడ్డే శ్రీను (గ్రానైట్ శ్రీను),డోజర్ రాజు,గోవింద్ మేస్త్రీ,పునంరాం (లెబర్ మేస్త్రీ)లు గురుప్రీత్ కంపెనీ మేనేజర్ బుచ్చిబాబు అధీనంలో ఉన్న సబ్ కాంట్రాక్టర్ శ్రీధర్‌కు సుమార్ 32 లక్షల విలువ చేసే మేటిరియల్ సప్లై చేశారు.విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి కావస్తున్న అప్పుడు,ఇప్పుడు డబ్బులు ఇస్తానంటూ బుకాయిస్తూ వచ్చాడు.సబ్ కాంట్రాక్టర్ శ్రీధర్ అల్లుడు సుమంత్ కూతురు కావ్యలు,మాల్ మేటిరియల్ కోసం మూడు చెక్కులిచ్చారు.తీరా బ్యాంకుకు వెళ్లి చూడగా చెక్కులు బౌన్స్ అయినట్లు నిర్ధారణ కావడంతో మెటిరియలిస్ట్ వడ్డె శ్రీను అవాక్కైయ్యాడు. ఆందోళనకు గురైన శ్రీను సబ్ కాంట్రాక్టర్ శ్రీధర్‌కు ఫోను చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది.తాను మోసానికి గురైనట్లు నిర్ధారించుకున్న శ్రీను మరికొందరు పాట్నర్స్‌తో రాజమండ్రిలో ఉన్న శ్రీధర్ ఇంటికి వెళ్లిన ఫలితం లేకపోయింది.ఈ సంఘటన విషయమై ట్రాన్స్‌మిషన్ కమిషన్ తెలంగాణ లిమిటెడ్ సిఎండికి,నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సివిల్ కాంట్రాక్టు పనుల్లో దినసరి కూలీలకు వెతనాలు సైతం ఎగగొట్టి పరార్ కావడంతో మధ్యప్రదేశ్ వలస కూలీల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.సబ్ కాంట్రాక్టర్ శ్రీధర్ డబ్బులివ్వకుంటే మాకు చావే శరణ్య మంటున్నారు.ఈ సంఘటనపై స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యను అడగ్గా వడ్డె శ్రీను ఫిర్యాదు చేసింది.వాస్తవమే ,ఈ సంఘటనపై అన్నికోణాల్లో విచారిస్తూ దర్యాప్తు చేస్తున్నామన్నారు.



సబ్ కాంట్రాక్టర్ చెతిలో మోసపోయామని బౌన్స్ అయిన చెక్కులను చూపుతున్న బాధితులు

## కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- తాండూరులో 28 పరీక్ష కేంద్రాలు
- అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**తాండూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

ఈ నెల 28న నిర్వహించే కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా నిర్వహించేందకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. బుదవారం తాండూరులో తులసీ గార్డెన్‌లో పరీక్ష కేంద్రాల ఛీఫ్ సూపరిండెంట్, పర్యవేక్షకులు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ నెల 28న నిర్వహించే కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుదంని అన్నారు. తాండూరులో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు వచ్చే విధంగా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 1గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 1గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షలకు హాజయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ ద్వార హాజరు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అభ్యర్థులు చేతులకు గోరింటాకు, మెహందీ వంటివి వేసుకోరాదని సూచించారు. అదేవిదంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఉద్యోగం ఇప్పాస్తామని చెప్పి మోసం చేయడం జరుగతుందని, కావున ఎవరు అటువంటి మోసపూరిత మాటలను నమ్మవద్దని, అలాంటి వారు ఎవరైనా మీ దృష్టిలో కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి.

## బుగ్గానగర్‌లో డ్రైనేజీ నిర్మాణానికి స్థల పరిశీలన



ఘట్‌కేసర్ బుగ్గానగర్‌లో డ్రైనేజీ నిర్మాణానికి ఇరిగేషన్ అధికారితో చర్చిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్

**ఘట్‌కేసర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** భూగర్భడ్రైనేజీ నిర్మాణం చేసి ప్రజలకు వరద సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 13వ వార్డులోని బుగ్గబావి వద్ద బుధవారం డ్రైనేజీ నిర్మాణం కోసం ఆమె కమీషనర్ వసంత, ఇరిగేషన్ ఏఇ పరమేశ్, కౌన్సిలర్లతో కలిసి స్థల పరిశీలన చేశారు. వాగులో చేరే వరదనీటి కాలువను కొందరు మట్టిపోసి మళ్లించడం వల్ల బుగ్గానగర్ కాలనీకి వరద సమస్య ఉత్పన్నమవుతుందని ఇళ్లలోని మురికి వచ్చిందని స్థానికులు తెలిపారు. సర్వేనంబర్ 484లో ఉన్న నాలా ప్రకారం భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయాలని పైపులైను ద్వారా మురికినీటిని నాలా ద్వారా ఎరుమల్లెవాగులో కలపాలని నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. నాలాకు ఆటంకం కల్గించే వారిపై చర్యలు తీసుకోవాలని డ్రైనేజీ ఏర్పాటుకు స్థానికులు సహకరించాలని సూచించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్,షేక్ జహంగీర్, కుతాడి రవీందర్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అటవీశాఖ జిల్లా అధికారిగా వెంకటేశ్వర్‌రెడ్డి

### -అడవుల సంరక్షణకు చర్యలు..

**వికారాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** అటవీశాఖ జిల్లా అధికారిగా వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం బాద్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహించిన వేణుమాధవ్‌రావు ఆమనగల్లుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహించిన వెంకటేశ్వర్‌రెడ్డి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, అడవుల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. హరిత హారం కార్యక్రమంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు కృషి చేస్తామన్నారు. కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతామన్నారు. జిల్లా అటవీశాఖ పరిధిలో సిబ్బంది కొరత ఉందని, దాదాపు 50 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 40 వేల ఎకరాల్లో అటవీ ప్రాంతం విస్తరించి ఉందని, ఈ అటవీ ప్రాంతానికి అనంతగిరి మణిహారంగా ఉందన్నారు. అనంతగిరి అటవీ ప్రాంతం నగరానికి దగ్గరలో ఉండటంతో పర్యాటకులు వారాంతంలో వస్తుంటారని, పర్యాటకులు అటవీ ప్రాంతానికి వచ్చినప్పుడు కాలుష్యం జరుపకుండా అటవీ అందాలను వీక్షించాలని సూచించారు. ఎవరైన అటవీ సంపదకు విఘాతం కలిగించిన, వన్య ప్రాణులకు ఇబ్బందులు తలపెట్టిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లాకు గిరిజన్ భవన్, ఎస్టీ ఆశ్రమ స్కూల్‌కు నిధులు కేటాయించాలి

### -సిఎం కెసిఆర్‌ను కోరిన వైనం
### -మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన ధన్‌రాజ్‌నాయక్
### -ప్రతిపాదనలు సిఎంకు పంపిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లాకు గిరిజన భవన్, ఎస్టీ ఆశ్రమ స్కూల్ ఏర్పాటుకు 2021-22బడ్జెట్‌లో నిధులు కేటాయించి విడుదల చేయాలని సిఎం కెసిఆర్‌ను కోరుతూ రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి లేఖ ద్వారా కోరటం జరిగిందని, దీనికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌ను కలిసి నిధుల కేటాయింపునకు కృషి చేయాలని కోరినట్లు రాష్ట్ర లంబాడ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎ.ధన్‌రాజ్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు మేడ్చల్ నియోజకవర్గ గిరిజనుల జనాభా అధికంగానే ఉంటుందని, వారి సంక్షేమం, సౌకర్యాల కోసం, వారి అవసరాల కోసం గిరిజన భవన్‌ను, ఎస్టీ ఆశ్రమ స్కూల్ ఏర్పాటుకు మంజూరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగిందన్నారు. దీనికి సంబంధించి ఎస్టీ ఆశ్రమ స్కూల్ నిర్మాణం కోసం 3కోట్ల రూపాయలు, జిల్లా గిరిజన భవన్ నిర్మాణంకు కోటి50లక్షల రూపాయలు మంజూరు చేసి నిధులు 2021-22బడ్జెట్‌లో కేటాయించి నిధులు విడుదల చేయాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించి పనుల అంఛనాను సంబంధిత అధికారుల ద్వారా చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపటం జరిగిందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో గిరిజనుల కోసం జిల్లాకు చెందిన మంత్రి మల్లారెడ్డి ప్రతిపాదనలు పంపటం, దీనికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖమంత్రి సత్యవతిరాథోడ్‌ను కలిసి మంత్రి ప్రతిపాదనలు,వినతిపత్రంను అందజేసినట్లు నిధులు విడుదలకు తమ పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపినట్లు, సిఎం కెసిఆర్‌ను గిరిజనుల కోసం ఎస్టీ ఆశ్రమ స్కూల్, గిరిజన భవన్ కోసం నిధులు విడుదల చేయాలని కోరుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎ.ధన్‌రాజ్‌నాయక్ పేర్కొన్నారు.



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌ను కలిసిన లంబాడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.ధన్‌రాజ్‌నాయక్

# సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

**కొందుర్గు, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :**
గ్రామాలాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే ప్రభుత్వ ఆశం నెరవేరుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్లఓ ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసబ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని, అవి అర్హులైన వారికి అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వార రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు సరాఫరా చేస్తున్న నీటిని కొందరూ పైపులను ధ్వంసం చేసని భవనాల నిర్మాణాలకు వాడుకోవటం మంచిది కాదన్నారు. అలాంటి వారాపై సంబంధితాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పనులు చేయాలని సూచించారు. మండల వ్యవసాయ సిబ్బంది క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పంటల నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి మధుసూదన్‌కు సూచించారు. మిషన్ భగీరత పైపులను ధ్వంసం చేస్తే చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో దండోరా వేయించాలని సర్పంచులను ఆదేశించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారించుటములో అధికారులు సమకరించటము లేదని పలువురు సభ్యులు ప్రశ్నల మధ్య మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధన ఎలా చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని వెంకిర్యాల సర్పంచి లింగంగౌడ్ ఆరోపించారు. మధ్యాహ్న భోజనం బిల్లులు రాకుంటే నిర్వహకులు వంట ఎలా చేస్తారని టేకులపల్లి సర్పంచి పవిత్రారెడ్డి ప్రశ్నించారు. పాఠశాలలో స్వీపర్లు లేనందున జీపీ సిబ్బంది చేత శుభ్రం చేయయిస్తున్నామని ముట్పూరు సర్పంచి నర్సింహ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వంట బిల్లులు ప్రభుత్వానికి పంపించామని ఎంఈఓ కిష్టారెడ్డి తెలిపారు. సర్పంచులు పాఠశాలలను తనిఖీ చేయాలని ఎంఈఓ కోరారు. రరేగడి చిల్కమర్రిలో వెంటనే పాఠశాల భవనానికి కొలతలు ఇవ్వాలని డీప్యూటీ ఈఈ చిరంజీవిచారిని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆదేశించారు. పీఎం కిసాన్ డబ్బులు ఖాతాలు లేనని వివిధ బ్యాంకుల్లో జమ కావటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విశ్వనాథ్‌పూర్ సర్పంచి శ్రీధర్‌రెడ్డి అగ్రహాం వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి వ్యవసాయా శాఖ ఏఈఓలను నియమించిన తప్పులు ఎందుకు చేస్తున్నారని సరిగ్గా రైతు వివరాలు నమోదు చేయాలని ఏఓను ఆదేశించారు. బైరంపల్లిలో అంగన్వాడీ సెంటర్ లేనందున చర్చిలో నిర్వహిస్తున్నారని ఎంపీటీసీ బారతమ్మ చెప్పారు. ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని సూపర్‌వైజర్ లక్ష్మీబాయి తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో సిమెంట్ రోడ్డు నిర్మించిన బిల్లులు రావటం లేదని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు ఘుత్యాతాండలో మిని అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని సర్పంచి జంగం సంధ్య కోరాగా ఎమ్మెల్యే స్పందించి జనాభా లెక్క చేయాలని సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. మూట్పూర్ గ్రామంలో అదనంగా ఆశ వర్కర్‌ను నియంచాలని సర్పంచి నర్సింహ్మారెడ్డి కోరాగా డాక్టర్ అమృత పరిశీలిస్తామన్నారు. కొందుర్గు నుంచి లూర్దునగర్ వరకు రోడంతా గుంతలు పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచులు కావలి ఆదిలక్ష్మీ, రాంరెడ్డి, ఎంపీటీసీ ఇస్తారమ్మలు కోరారు. అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యేలా చూడాలని ఎమ్మెల్యే ఎంపీడీఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ ఎదిరారాగమ్మ, ఎఎంసీ ఛైర్మన్ మన్నె కవిత, తహసీల్దార్ తాఫీక్ అహ్మాద్, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, పీఎసీఎస్ ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



దమ్మాయిగూడ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్దిదారులకు బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సిహెచ్.మల్లారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. మిలన్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీకి చెందిన 50 మంది లబ్దిదారులకు రూ.1,00,116ల చొప్పున మంత్రి మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. 57 ఏళ్ల వృద్దులకు ఆసరా పథకం కింద మంజూరైన ఫింఛన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేద్దాం

-టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అగస్టు 24, ప్రభాతవార్త:**
నేడు కొంగరకలాన్‌లోని నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం జరగబోయే ముఖ్యమంత్రి కేసిఆర్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి విజవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నాయకులను,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేరు చిరస్థాయిగ నిలిచి పోతుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తుందని కొనియాడారు. సభకు సభకు జిల్లా వ్యాప్తంగా 30వేల మందికి పైగా తరలించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ సంఘాల నేతలు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## భార్య మృతితో మనస్థాపం..వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
భార్య కాన్సర్‌తో మృతిచెందగా ఓవ్యక్తి తీవ్ర మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్ కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. జనగాం జిల్లా లింగాల ఘనపురం మండలం గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన జిల్లపల్లి ఎల్లేశ్ (40) పోచారం మున్సిపల్ అన్నోజీ గూడ రాజీవ్‌గృహకల్పకాలనీలో భార్య పిల్లలతో కలిసి ఉంటున్నాడు. అతనికి 10 సంవత్సరాల క్రితం వివాహం కాగా ఇద్దరు కుమారులు గణేశ్ (10), సాయి (9)లు ఉన్నారు. ఎల్లేశ్ నారపల్లి సమీపంలోని ఎంజేఆర్ స్వేర్ మాల్‌లో హౌస్ కీపింగ్ పని చేస్తుండేవాడు. భార్య స్వర్ణ 8 నెలల క్రితం గొంతుక్యాన్సర్‌తో భాధపడుతూ మృతిచెందింది. దీంతో ఎల్లేశ్ అప్పటి నుంచి మానసికంగా కృంగిపోతున్నాడు. ప్రతిరోజు అతని భార్యను తలచుకుంటూ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈక్రమంలో బుధవారం ఉదయం అతను ఉంటున్న ఆర్‌జికె 60/22 ఇంట్లో ఫ్యాన్‌కు చీర తో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడు గణేశ్ లేచి చూడగా ఉరివేసుకొని ఉండటంతో నాన్నమ్మ మంగమ్మకు చెప్పగా ఆమె వచ్చి బోరున విలపించింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘట్‌కేసర్ పోలీసులు చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించారు. భార్య మరణాన్ని జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి మంగమ్మ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎన్. చంద్రబాబు తెలిపారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ దిష్టిబొమ్మ దహనం

**నిజాంపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం ముస్లింల ఆధ్వర్యంలో నగరానికి చెందిన గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్ట వద్దని, దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. రాజాసింగ్ క్షమాపణలు చేపట్టాలని, అదేవిధంగా శాసనసభ్యత్వాన్ని రద్దుచేసి ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ముస్లింల మనోభా వాలు దెబ్బతీసే విధంగా ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు మళ్లీ పనరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, దూదేకుల నూర్భాష వృత్తి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అజ్గర్, అధ్యక్షులు అబ్దుల్ పాషా, మండల ముస్లిం మైనార్టీ సోదరులు మసూద్, జనాబ్ అన్వర్ సాబ్, అబ్దుల్ అజీజ్, బాబుమియా, షాదుల్, తుల్వా, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై చర్యలు తీసుకోవాలి

**కొల్చారం, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేరాఫ్ అడ్రస్ గా మారిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు చౌరిగారి భాస్కర్, మండల అధ్యక్షులు పాతూరి దయా కర్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు దొంకెన మల్లేష్ డిమాండ్ చేశారు. కొల్చారంలోని మెదక్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయిస్తూ రాచరిక పాలన సాగిస్తున్నారని అన్నారు. కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్‌లో ప్రధాన భూమిక పోషిస్తుంటే చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్, ఎనగండ్ల శక్తి కేంద్ర ఇంచార్జి రెడ్డిగారి సిద్ధిరాంరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కొట్టల దేవరాజు, నాయకులు చౌరిగారి భాస్కర్, మందాపూర్, కిష్టాపూర్, అంసానిపల్లి బూత్‌ల అధ్యక్షులు వెంకట్, మహేష్, చంద్ర శేఖర్, రవిగౌడ్, యువ నాయకులు రమేష్, నవీన్ పాల్గొన్నారు.

## రామాయంపేటలో బిజెపి నిరసన దీక్షలు

**రామాయంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
రాష్ట్ర భారతీయ జనత పార్టీ పిలుపు మేరకు రామాయంపేట మండల, పట్టణశాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. తెలంగాణలో బండి సంజయ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజ సంగ్రామ యాత్ర ప్రజల లోకి వెళ్లి అధికార తెరాసా పార్టీ 9 ఏండ్లలో వైపాల్యాలను, కుటుంబ నియంత్రణ పాలన అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చని తెరాసా ప్రభుత్వం గడీల పాలనను గద్దే దించడానికి ప్రజాస్వామ్య బద్ధంగా పాదయాత్ర చేస్తూ ఉంటూ తెరాసా ప్రభుత్వ పోలీస్ వ్యవస్థ అడ్డం పెట్టుకొని యాత్ర భగ్నం చెయ్యడం జరిగింది. దీన్ని ఖండిస్తున్నాం, ఢిలీల్లో లిక్కర్ స్కాంలో సీఎం కూతురు ఎమ్మెల్సీ కవిత దోషిగా తేలడం జరిగింది. దీన్ని జీర్ణించుకొని తెరాసా ప్రభుత్వం ప్రజలను పక్కదోవ పట్టించడానికి బీజేపీ కార్యకర్తలపైన దాడులు, కేసులు, దాడులకు పాలు పడుతూ అణిచివేత కుట్ర చేస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చేస్తామని అదేవిధంగా తెలంగాణ సంపద, అంతకుడా కల్వకుంట కుటుంబం చేతులలోనే దాచుకోవడం జరిగింది. బీజేపీ అధికారంలోకి రాగానే ఈ అవినీతి అరాచక పాలనాను తెరాసా అవి నీతి నాయకులను జైలుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ నెల 27న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ముఖ్య అతిథిగా బండి సంజయ్ ఆధ్వర్యంలో ప్రజ సంగ్రమ యాత్ర ముంగిపు సభ విజయవంతం చేస్తాం, బీజేపీ కార్యకర్తలు లాఠీలకు, కేసులను భయపడే వాళ్ళు కదూ కేసులతో కార్యకర్తలను అణిచివెయ్యలేరు ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు శివరాములు, పట్టణాధ్యక్షులు శంకర్ గౌడ్, కౌన్సిలర్ సుందర్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్, నవీన్ గౌడ్, పట్టణ కార్యదర్శి నరేందర్, సీనియర్ నాయకులు లక్ష్మణ్, చింతల శేఖర్, దయానందరెడ్డి, రాగుల ఎల్లం, కిసాన్‌మోర్చా సిద్దరాములు, గీత సెల్ కన్వీనర్ ఎల్లం గౌడ్, ఓబీసీ మోర్చా కార్తీక్, రమేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో బిజెపిని అడ్డుకోలేరు



నిరసన దీక్షలు చేస్తున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ బీజేపీ ఎదుగుదల చూసి ఓర్వలేకపోతుందని, అందుకే అక్రమ అరెస్టులు, దాడులతో అడ్డుకోవాలని చూస్తుందని, బీజేపీని అడ్డుకోవడం ఎవరి తరం కాదని బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, బీజేపీ నాయకుల అరెస్టులను ఖండిస్తూ షాద్‌నగర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మఠం ఋుషికేష్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి, భూపాలచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, వంశీకృష్ణ, చెట్ల వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత టీఆర్ఎస్ పాలన చూస్తే తెలంగాణ రాష్ట్రంలో రజకార్ల పాలన సాగుతున్నట్లు కనిపిస్తుందని ఆయన విమర్శించారు. ప్రజా సంగ్రామ యాత్ర ద్వార బీజేపీకి, బండి సంజయ్‌కి వస్తున్న ప్రజాధారణను చూసి తట్టుకోలేకపోతున్న కేసీఆర్ కనుసన్నుల్లో బీజేపీ నాయకులపై దాడులు అరెస్టులు చేయిస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కేసీఆర్ కుమార్తె కవిత ఉన్నందుకు ప్రజల దృష్టిని మళ్లించడానికి బీజేపీ నాయకులపై దాడులు అరెస్టులకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాడకట్టా విజయ్‌కుమార్, శ్రీనివాసచారి, అనూషప్రభు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలుపున్న బీపేపీ నాయకులు.

**పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాలాజీ టౌన్‌షిప్‌లోని ఆయన స్వగృహంలో బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ఎంతో శాంతి యుతంగా పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్‌గా పాదయాత్రకు విఘాతం కల్పిస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న టీఆర్ఎస్ పాలకులు అడ్డుపడటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కున్న తన కూతురుని రక్షించుకోవడానికి సీఎం కేసీఆర్ ఆడుతున్న దొంగనాటకాలను ప్రజలు చూస్తున్నారని, రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ పాలనకు చరమ గీతిక పాడి సాగనంపుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ సింగ్‌నాయక్, నర్సింహా యాదవ్, మురళీ, ఇషనతి శ్రీనివాస్, ననుగోముల శ్యాంసుందర్‌రెడ్డి, అనుష, ఆకుల ప్రదీప్, నర్సింహా, విఠల్, గణేష్, గజ్జెల ప్రవీణ్, అభిరామ్, శ్రీశైలం, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జంగ హరికృష్ణ యాదవ్ కౌన్సిలర్ పదవికి రాజీనామా

**మేడ్చల్, ఆగస్టు 24. ప్రభాతవార్త :**
మేడ్చల్ మున్సిపాలిటిలో 15వ వార్డు కౌన్సిలర్ జంగ హరికృష్ణ యాదవ్ తన కౌన్సిలర్ పదవికి బుధవారం రాజీనామా చేశాడు. అధికారపార్టీకి చెందిన కౌన్సిలర్ రాజీనామా చేయడంతో మేడ్చల్‌లో టీఆర్ఎస్ పార్టీతో పాటు నాయకుల్లో తీవ్ర ఉత్కంటబరితంగా మారింది. మేడ్చల్ మున్సిపాలిటితో పాటు మేడ్చల్ మండలంలోనెఅధికార పార్టీకి చెందిన వ్యక్తి ప్రజా పతినిది పదవిలో ఉండి రాజీనామా చేయడం ఇదే మొదటిసారి కావడంతోచర్చనీయాంశంగా మారి మేడ్చల్‌లో తీవ్ర చర్చకు తెరలేపింది. మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ తీరుఒంటెద్దు పోకడతోనె కౌన్సిలర్లల్లో అసహనం మొదలైందని కొంతమంది చర్చించుకుంటుండగా,కౌన్సిలర్లుగా గెలిచిన తమకు మున్సిపాలిటిలో ఎలాంటి గౌరవం ఇవ్వడం లేదని లోలోపలమదన పడుతున్నారనె ప్రచారం కొనసాగుతున్నది. అదే విదంగా మున్సిపాలిటిలో ప్రజలకు తాము ఇచ్చినహమీలను నెరవేర్చక పోవడమే ఇందుకు తార్కాణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మున్సిపాలిటిలో పలు మార్లు వివిద వార్డులకు చెందిన కౌన్సిలర్లు తమ పదవులకుతగ్గ న్యాయం జరుగడం లేదని, తమను గౌరవించకపోగా మున్సిపల్ అధికారులు కూడ తమను కౌన్సిలర్లుగా పరిగణించడం లేదని చెబుతూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డికి కూడవిన్నవించుకోవడం తెలిసిందే. అంతే కాకుండ ప్రొటోకాల్ విషయంలో కూడ తమ ఫోటోలుఫ్లెక్సీలో కూడ పెట్టడం లేదని గొడువకు దిగిన దాఖలాలు కూడ ఉన్నాయి. ఇక కౌన్సిరల్ జంగ హరికృష్ణ యాదవ్ అయితే తన వార్డులో ఏమి జరుగుతుందో తనకు తెలియకుండానెజరిగిపోతుందని, తను చెబితే మురికి కాలువలు కూడ శుభ్రం చేయడానికి సిబ్బంది రావడం లేదని వాపోతున్నాడు. అంతే కాకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా వారిపై చర్యలకు ఫిర్యాదు చేసినా...ఎవరు పట్టించుకుపోగా తనకు తెలియకుండానె తన వార్డులో అక్రమనిర్మాణాలకు కూడ అనుమతులు ఇస్తున్నారని పలుమార్లు ఆయన అధికారులకు కూడఫిర్యాదు చేశాడు. ఇన్ని చేసినా తనను పట్టించుకోవడం లేదని ఆయన పలుమార్లు బహిరంగంగానెవిమర్శలు గుప్పించాడు. ఇలా కొంతమంది కౌన్సిలర్లు తమ ఆవేదనను మంత్రి దృష్టికిసైతం తీసుకెళ్లినా ఆయన మాత్రం అప్పటికప్పుడు ఏదో హంగామా చేసి బుజ్జగింపు చర్యలకుపాల్పడుతన్నట్లు నటిస్తారని బహిరంగంగానె అందరికి తెలిసిన విమర్శగా చర్చించుకుంటున్నారు. మంత్రి మల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ విషయంలో ఎవరు ఎంత చెప్పినా వినకుండా చైర్మన్‌వైపె మాట్లాడుతారని, పార్టీలో ఎవరు ఉంటే ఏంటి, లేకుంటే ఏంటి అనే దోరణిలో మంత్రి ఉంటున్నారనె విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా రాజీనామా చేసిన విషయం మేడ్చల్‌లో దావనంలా వ్యాపించడంతో మంత్రి మల్లారెడ్డి మేడ్చల్‌కు విచ్చేసి కౌన్సిలర్లతో, ముఖ్యనేతలతో రహస్య సమావేశం నిర్వహించినట్లుతెలిసింది. రాజీనామాను వెంటనే ఆమోదించవద్దని త్వరలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి అన్ని విషయాల్లోచర్చించుదామని సూచించినట్లు విశ్వసనీయ సమాచారం

## పత్తి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**మర్కుక్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని ఎర్రవల్లిలో పత్తి పంటలను బుధవారం మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యం లో సిఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పత్తిని ఆశించే గులాబిరంగు పురుగు నివాం ఁణకు లింగాకర్షణ ఏరలను పొలాల్లో ప్రదర్శించాలని తెలిపారు. ఏరలను పొలాల్లో వాడడంవల్ల తల్లి పురుగులు ఆకర్షించబడి బుట్టల్లో పడిపోవడం తో పురుగు ఉదృతి తగ్గుతుందని తెలిపారు. పురుగు మందులకు అయ్యే ఖర్చు తగ్గించుకోవచ్చుని రైతులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, సురేందర్‌రెడ్డి, రజినికాంత్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

-కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి పిల్లనగోయిన రాజు

**గజ్వేల్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** రాజస్థాన్ రాష్ట్రంలో దళిత విద్యార్థి ఇంద్రకుమార్‌మేగ్వాల్‌ను, దళిత ఉపాధ్యాయురాలిని హత్యచేసిన దుండగు లను శిక్షించాలని కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి పిల్లనగోయిన రాజు ఆధ్వర్యంలో బుధవారం గజ్వేల్ పట్టణంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దళితులపై దాడులు జరుగుతున్నా వాటిని కప్పిపుచ్చే ప్రయత్నంలో నేడు వ్యవస్థలు ఉన్నాయని, దళితులపై దాడులను ఖండించాలన్నారు. కేవలం పేరుకు మాత్రమే దళితులకు రక్షణగా చట్టాలు ఉన్నాయని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. నిందితులను కఠినంగా శిక్షించా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు శేఖర్, కర్ణాకర్, ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత

**జగదేవ్‌పూర్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన గుండ్రెడ్డి శ్రీపాల్‌రెడ్డి బుధవారం తన తండ్రి గుండ్రెడ్డి ప్రతాప్‌రెడ్డి జ్ఞాపకార్థం వట్టిపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల సత్యనారాయణ, నాయకులు వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు నర్సింహ్మారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, పాల్గొన్నారు.

## బేగంపేట సత్యసాయి సేవా సమితి విద్యార్థులకు చేయూత

**వర్గల్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం వేలూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలు రమ ఆధ్వర్యంలో హైద్రాబాద్ బేగంపేట సత్యసాయి సేవా సమితి సభ్యులు సాయికుమార్ విద్యార్థులకు పర్స నాలిటీ డెవలప్మెంట్, మోటివేషన్ తరగ తులు, బాలికలకు రూ.45వేల విలువైన శానిటైజర్ ప్యాకెట్‌లను అందజేశారు. గజ్వేల్‌కు చెందిన డాక్టర్ రఫత్ వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కనకరాజు, ఉపాధ్యాయురాలు జ్యోతి, విజయవిమల, నాగేందర్‌రెడ్డి, రాములు, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, విజయమాధవి, ఈశ్వర్, రాధ, శైలకుమారి, సంగీతశ్రీ, జ్యోతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చేస్తున్న ప్రభుత్వం

-బిజెపి జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్

**హుస్నాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొడుతూ బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి రాష్ట్ర కమిటి, జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి పిలుపు మేరకు వారు నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా స ంగ్రామ యాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల ఆశీర్వాదంతో కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్య, కాయిత అరుణ్‌రెడ్డి, కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్, మహేందర్‌రెడ్డి, బొమ్మగాని సతీష్, తట స్వరూప, ఒబిసి మోర్చ జిల్లా కార్యదర్శి కందుకూరి సతీష్, నాయకులు రవి, పోలోజు రవీందర్, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రతపాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం సాంస్కృతిక శాఖ అధికారులు, నాలుగో వార్డులో పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులు, మొక్కల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పరి శుభ్రత పాటించడంతోపాటు ఇంట్లోనే తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సి పల్ సిబ్బందికి అందించాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్‌పిలు, ఆశ కార్యకర్తలు, సాంస్కృతిక సారథి టీం లీడర్ ఎనగందుల భాస్కర్, శంకర్‌బాబు, సౌమ్య, అరుణ పాల్గొన్నారు.

## మర్కుక్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**మర్కుక్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** బిజెపి నేతలపై జరిగిన లాఠీఛార్జికి నిరసనగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మర్కుక్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బిజెపి నేతలపై లాఠీఛార్జి చేసి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని ధర్మ దీక్షకు వెళ్లకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం బిజె పికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే బండి సంజయ్ పాదయాత్ర, ధర్మ దీక్షను అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమని, బిజెపి అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజా సంక్షేమం కోసం పలు పథకాలు అమలు



కీసర మండల కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆయన కళ్యాణలక్ష్మి, సిఎం సహాయనిధి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గోదుమకుంటకు చెందిన నాచారం కస్తూరి, ఎ.స్వాతిలకు కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.1,00,116ల చొప్పున, పొట్ట పోచయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ.40,000లు చెక్కులను మంత్రి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ పూస వెంకటేశ్, కీసర ఎంపిపి మల్లారపు ఇందిరా, ఎంపిడిఓ పద్మావతి, కీసర సర్పంచ్ మాధురి, గోధుమకుంట సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి, ఉపసర్పంచ్ సోమని అంజనేయులు, వార్డుసభ్యులు పుట్ట బాలరాజు, చీర శేఖర్, చీర రజితశ్రీ, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, తాండూరి సంధ్య, నాచారం పద్మ, మంచాల స్వరూప, జంగం శివయాదవ్, మాజీ ఎంపిటిసి పెంటయ్య, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు చీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**
జగ్గంగూడ గ్రామపంచాయతీ సంపన్‌బోల్ గ్రామానికి చెందిన లక్ష్మాపూర్ స్వామి గుండెపోటుతో మృతిచెందటంతో బాధిత కుటుంబానికి గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల నాయకులు వి.మురళీగౌడ్, ప్రవీణ్ గౌడ్‌లు ఆర్థిక సహాయంను అందజేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ,సంపన్‌బోల్ గ్రామంలో వారి నివాసంకు గ్రామ సర్పంచు, నాయకులు వెళ్లి మంత్రి మల్లారెడ్డి తరపున ఆర్థిక సహాయంను ఐదు వేల రూపాయలు అందజేశారు. ఆయన మృతిపట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. దీనిలో గ్రామ సర్పంచు విష్ణువర్దన్‌రెడ్డి, మండల నాయకులు వి.మురళీగౌడ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు ప్రవీణ్‌గౌడ్‌లు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టిఆర్ఎస్ నాయకులు, వార్డుసభ్యులు, అనిల్‌రెడ్డి,మహేశ్, శివ,మాజీ సర్పంచు సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచు సురేందర్‌రెడ్డి, బాల్‌నర్సింహ్మా, బిక్షపతి, జెడల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లారీ ద్విచక్ర వాహనం ఢీ

-ఒకరు మృతి, మరొకరికి గాయాలు

**కొడంగల్,ఆగష్టు 24,ప్రభాతవార్త:** అతివేగంగా వస్తున్నలారీ ముందుగా వెళ్తున్న బైక్‌ను ఢీకొన్న సంఘ టనలో భార్యమృతి చెందగా భర్తకు గాయాలైనా ఘటన మండల పరిధిలోని రావులపల్లి చెక్‌పోస్ట్ సమీ పంలో చోటుచేసుకుంది.ఎస్సై రవి కథనం మేరకు కోడంగల్ మండల పరిధిలోని అంగడిరైచూర్‌కు చెందిన బడకాల వెంకట్‌రెడ్డి తన భార్య చంద్రకళతో కలిసి మంగళవారం అత్తగారి గ్రామం అయిన నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని బోగారం గ్రామానికి తనసొంత ద్విచక్ర వాహనం టిఎస్34 బి3854 పై వెళ్లారు.తిరిగి బుధవారంరోజు తమ స్వగ్రామం అంగడిరైచూర్‌కు వస్తుండగా కొడంగల్ మండల పరిధిలోని రావులపల్లి చెక్‌పోస్ట్ సమీపంలోని మూలమలుపు దగ్గర వస్తున్న క్రమం లో యాదగిరి వైపు నుంచి కొడంగల్ వైపు వస్తున్న చక్కెరలోడ్ లారీ ఏపి24వై6459 అతివేగంగా వెనుకనుంచి వస్తు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.సంఘటణలో భార్య చంద్రకళ రెండు కాళ్లపైనుంచి లారీ వెళ్లడంతో కాళ్లు విరిగిపోయి తీవ్రగాయాలు కాగా భర్త వెంకటరెడ్డికి స్వల్ప గాయాలయ్యా యి.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చంద్రకళ మృతిచెందగా,భర్త వెంకట్‌రెడ్డికి వైద్యులు చికిత్స అందించారు.సంఘటనపై భర్త వెంకట్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు.

## మంత్రి హరీశ్‌రావును కలిసిన వినయ్‌రెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 24 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ టిఆర్ఎస్‌వి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాడి వినయ్‌రెడ్డి బుధవారం మంత్రి హరీశ్‌రావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అలాగే ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ అభివృద్ధి చెందిందన్నారు. తన జన్మదినం సందర్భంగా మంత్రి, ఎంపితో పాటు కార్పోరేషన్ చైర్మన్లను కలిసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు రహమాన్, షారూఖ్, శివ, శ్రేయస్ తదితరులు ఉన్నారు.

## డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలి

ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి విఆర్ఎ సంఘం వినతి



పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్‌లో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న పూడూరు మండల విఆర్ఎలు

**పూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పూడూరు మండల విఆర్ఎల సంఘం బుధవారం పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేసింది. పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో నూతనంగా మంజూరీ అయిన ఆసరా పించిన్ల ప్రొసీడింగ్‌లను లబ్దిదారులకు అందజేస్తున్న క్రమంలో మండల విఆర్ఎల సంఘం అద్యక్షుడు రాంచెంద్రయ్య అద్వ ర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విఆర్ఎలు ఎమ్మెల్యేను కలిసి తమ డిమాండ్లను వివరించారు. గతంలో సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ తాము నెల రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేద న చెందారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా సిఎం దృష్టికి తీసుకు వెళ్లాని వారుకోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన విఆర్ ఎలు సంతోష్, శ్రీనివాస్, లింగం, అనంతయ్య, లక్ష్మణ్, ప్రకాష్, అంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ



**నాగారం ఆగస్టు24, ప్రభాతవార్త :**
పేద ప్రజలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. నాగారం పురపాలక సంఘం పరిధిలోని మిలన్ గార్డెన్‌లో బుధవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్ధి దారులకు అందజేశారు. 57 సంవత్సరాలు దాటిన వారికి తెలంగా ణ ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్ మంజూరు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదింటి ఆడ కూతురు పెళ్లికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా నిలిచి కల్యా ణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా సహాయం అందజే స్తున్నారని తెలిపారు. అనంతరం నాగారం ప్రభుత్వ పాఠశాలలో 6,7,8 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి 6 నోటు పుస్తకాల చొప్పున మొత్తం 5000వేల నోటు పుస్తకాలను మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ , కమిషనర్ వాణిరెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు , పార్టీ పట్టణ అధ్యక్షుడు తెల్ల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీను, కో ఆప్షన్ సభ్యు లు, నాయకులు మోకు జగన్మోహన్ రెడ్డి, కొమిరెల్లి సుధాకర్ రెడ్డి, అన్నంరాజు సురేష్, దయాకర్ రావు, మాజీ వార్డు సభ్యులు సాయి నాథ్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు , మున్సిపల్ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**శంషాబాద్ ఆగస్టు24, ప్రభాతవార్త :**
మహమ్మద్ ప్రవక్తను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన గోషామహల్ శాసన సభ్యుడు రాజాసింగ్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషాబా ద్ ఆర్‌జీఐఎ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్ మెంట్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ , మండల కాంగ్రెస్ ఉపాధ్య క్షుడు జహంగీర్ పాషా తదితరులు మాట్లాడుతూ... వెంటనే రాజా సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ టిఆర్ఎస్ , ఎంఐఎం కలిసి ఆడుతున్న నాటకంలో భాగంగానే ఇదంతా జరుగుతున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అణచివేసే దోరనితో మూడు పార్టీలు కలిసి ప్రజలను మభ్యపెట్టెం దుకు మతకలహాలను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిం చారు. మైనార్టీలను ఓటు బ్యాంకుగా చేసుకుని రాజకీయం చేస్తున్న పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసి ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవై సి కనీసం ఇంతవరకు రాజాసింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయక పోవడానికి వారు తప్పు పట్టారు. కెసిఆర్ కూతురు లిక్కర్ స్కాం నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి అరెస్టుల పర్వానికి తెర లేపార ని అన్నారు. రాజాసింగ్ నువ్వు ఉదయం అరెస్టు చేసి సాయంత్రం వదిలిపెట్టడంతో వారి అసలు రంగు బయటపడిందని అన్నారు. హైదరాబాద్‌లో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి ఈ మూడు పార్టీ లు కుట్ర పన్ని ప్రజలను పిచ్చివాళ్లను చేస్తున్నారని ఆగ్రహం వ్య క్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు , అజీజ్ షహ బాద్, ప్రభాకర్, మనోజ్, ఫక్రుద్దీన్ అహ్మద్, పాల్గొన్నారు.

## సుల్తాన్‌పల్లిలో గౌడ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ

**శంషాబాద్ ఆగస్టు24, ప్రభాతవార్త :**
సుల్తాన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గౌడ సంఘం భవన నిర్మాణానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవా రం శంకుస్థాపన చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు కాసుల బాల రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రకాష్ గౌడ్ మాట్లా డుతూ... అందరూ సంఘటితంగా ఉండి భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు నీరటి తన్విరాజు ముదిరాజ్, నార్సింగ్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ దండు ఇస్తారి , శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కాసుల చంద్రశేఖర్ గౌడ్, స్థానిక ఉప సర్పంచ్ స్పందన సుధాకర్ గౌడ్, సంఘం సభ్యులు రాజు ప్రభాకర్, సిద్ద య్య, శ్రీకాంత్, నోముల వెంకటేష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



గౌడ సంఘం భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

# మాజీ ఎమ్మెల్యే చుట్టూ ఎన్నికల 'పద్మవ్యూహం'

### -టికెట్ కోసం చౌలపల్లికి తప్పని తీవ్ర పోటీ

**షాద్‌నగర్, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :**
మా చౌలపల్లి మళ్లీ వస్తాడు... తన ప్రతాపం చూపిస్తాడు... ఇది అభిమానుల మాట... ఆయనది అదే బాట... కానీ రాజకీయంగా ఆయన తీసుకున్న నిర్ణ యం దారి తప్పి ఎలా చేసింది... ప్రస్తుతం సరైన దారిని వెతుక్కునే ప్రయా ణంలో తీవ్రమైన పోటీ నెలకొనడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇతర పార్టీ ల్లోనూ దారులు మూసుకుపోవడంతో ఏం చేయాలో అర్థం కాని అయోమయ పరిస్థితి ఈ మాజీ ఎమ్మెల్యేది. 5 ఏళ్ల ఎమ్మెల్యేగా పనిచేసి తనకంటూ ఒక అభిమాన వర్గాన్ని సృష్టించుకున్న చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి కథ ఇది. రాజకీయంగా ఆయన గతం, వర్తమానం, భవిష్యత్తు గురించి ఒక్కసారి చెప్పుకుంటే... గతం లో కాంగ్రెస్ పార్టీలో పేరున్న నాయకుడిగా ఉంటూ ఇంతింతై ఎదిగిన ఫరూ ఖ్‌నగర్ మండలం దూసకల్ వాసి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జడ్పీటీసీగా పనిచేశారు. 2004 వరకు ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న షాద్‌నగర్ అసెంబ్లీ 2009లో జనరల్‌గా మారింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించిన ప్రతాప్‌రెడ్డి తీవ్రమైన పోటీలో సైతం టికెట్టు సాధించుకోగలిగారు. టికెట్టు రాక అలిగిన నేతలు ఎన్నికల్లో సహకరించకపోయినా తన చాతుర్యంతో కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఘన విజయం సాధిం



కేటీఆర్ సమాక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి (పాతచిత్రం)

చారు. అయితే 2014లో మాత్రం ఆయనకు పరాజయం తప్పలేదు. 2014 ఓటమి పాలైన ఆయన ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని సరైన కసరత్తు చేసి ఉంటే 2018లో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం దక్కేది. కానీ ఆయన కృషి లోపమో, నేతల సహకార లోపమో రెండవ సారి కూడా ఆయనకు ఓటమి తప్ప లేదు. అయితే ఎన్నికల్లో ఓటమి పొందినప్పటికీ ఆయనకు అభిమానుల సంఖ్య మాత్రం తగ్గలేదు. తదనంతరం కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేసి ఆయన టీఆర్ఎ స్‌లోకి వెళ్లిపోయారు. అప్పట్లో టీఆర్ఎస్ చేసిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా కాంగ్రెస్ నుంచి వలస వెళ్లిన వారిలో ఈయన పేరు కూడా ఉంది. అప్పటి నుం చి పార్టీలో ఉంటున్న ఆయనకు పార్టీ తరపున ఇలాంటి పదవులు, నామినేటేడ్ పోస్టులు దక్కలేదు... తనకు అంటూ ఉన్న వర్గానికి కూడా పార్టీలో సరైన ప్రాధాన్యత కనిపించలేదు. ఉద్యమ దశ నుంచి పార్టీలో ఉంటూ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అంజయ్య యాదవ్ తనకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసు కొని చాలా పటిష్టంగా ఉన్నారు. దీంతో టీఆర్ఎస్‌లో ప్రతాపరెడ్డి ప్రాధాన్యత తగ్గిపోయింది. ప్రభుత్వ పరమైన కార్యక్రమాలకు కూడా ఆయన ఎక్కడా పెద్దగా హాజరు కావడం లేదు. షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అనే పేరు కూడా ఉండటంతో తమదైన శైలిలో వీర్లపల్లి శంకర్ దూసుకుపోతున్నారు. ప్రతాప్‌రెడ్డి పరిస్థితి మాత్రం రెండిటికి చెడ్డ రేవడిలా మారింది. ఇలాంటి తరుణంలోనే అ సెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో తన దారి ఎటో అర్థం కాక ప్రతాప్‌రెడ్డి సత మతమవుతున్నట్లు స్పష్టం అవుతోంది. టీఆర్ఎస్ నుంచి టికెట్లు ఆశిస్తున్న వారి లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తర్వాత వినిపించే పేరు ప్రతాప్‌రెడ్డిదే. ఈప రిస్థితుల్లో బిజెపికి వెళ్లినా అక్కడ కూడా తీవ్రస్థాయి పోటీ ఉంది. రెండు సార్లు పోటీ చేసిన శ్రీవర్ధన్‌రెడ్డితో పాటు వివిధ సేవా కార్యక్రమాల ద్వారా పేరు తెచ్చు కున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కుమారుడు మిథు న్‌రెడ్డిలు ఉన్నారు. దీనికి తోడు అంజయ్యయాదవ్ అభిమానులు ప్రతాప్‌రెడ్డిని టార్గెట్ చేయడం చర్చనీయాంశమైంది. ఇటీవల కేటీఆర్ జన్మదినాన్ని పురస్క రించుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో అంజయ్యయాదవ్ ఫోటో లేకపోవడంతో ఆగ్రహించిన ఆయన అభిమానులు ఫ్లెక్సీలను చించేశారు. దీంతో ఇప్పటి నుంచే ప్రతాప్‌రెడ్డిని దూరం పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ఈ రాజకీయ పద్మవ్యూహంనుంచి ప్రతాపరెడ్డి ఎలా బయటపడతా అరోనన్న అంచనాలు నియోజకవర్గంలో భారీ ఎత్తున కొనసాగుతున్నాయి.

# ఆలయాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలు

### -ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట.. ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న అద్దంకి దయాకర్ దంపతులు, సర్పంచ్ ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి



అమ్మవారికి ధాన్యం సమర్పిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**
ఆలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నందివన పర్తి గ్రామంలో పునర్నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపి పి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సర్పంచ్ కంబా లపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి నేనావత్ రజిత రాజునాయక్, ఉప సర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్‌రెడ్డి, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బీలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు, ఆలయ కమిటీ సభ్యులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. భక్తిశ్రద్ధలతో సామూహిక హోమం నిర్వహించారు. అనంతరం ఏర్పా టు చేసిన సమావేశంలో అద్దంకి దయాకర్ మాట్లాడుతూ దేవాలయ నిర్మాణాలు ఆధ్యాత్మిక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. ఆలయాల పునర్ని ర్మాణంతోనే ఆయా సామాజిక వర్గాల్లో చైతన్యం ఏర్పడి ఐక్యత పెంపొందుతుం దన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. నంది వనపర్తి గ్రామం పురాతన దేవాలయాల పునర్నిరా ్మణానికి పుట్టినిల్లని పేర్కొన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జోగిరెడ్డి, వార్డు సభ్యులు అనిత రవీందర్, ఉమా అలెగ్జాండర్, రాధిక శేఖర్, కొండాపురం నాగరా జు, ఆలయ కమిటీ సభ్యులు మరాఠీ యాదయ్య, భూపతి దాసు, శెట్టిమళ్ల శాం తయ్య, బండి ఈశ్వర్, గోరేటి సత్యనారాయణ, మరాఠీ నర్సింహ, భూపతి రామకృష్ణ, పంబాల యాదయ్య, కాలే యాదయ్య, తెలగమళ్ల నరేందర్, ప్రశాం త్, పెరుమాళ్ల విక్రమ్, బుగ్గరాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ధ్యేయం

### -పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

**పూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదుగడమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచే స్తుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్, చెన్‌గోముల్, అంగడి చిట్టంపల్లి గ్రామాల్లో నూతనంగా మంజూరీ అయిన ఆసరా పింఛిన్‌లను అబ్దిదారులకు ఎంపిపి పూడు గుర్తి మల్లేశంతో కలిసి ప్రొసీడింగ్ స్మాట్‌కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా పించిన్లకోసం 65 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలకు కుదించి రాష్ట్రంలో 10 లక్షల మందికి నూతన పిచిన్లను మంజూరి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పెద్ద ఉమ్మెంతాల్‌కు 102 , చెన్ గోముల్‌కు 69, అంగడిచిట్టంపల్లి కి 36 పింఛిన్లు మంజూరి అయ్యాయని. వీరికి వచ్చే నెలనుండి డబ్బులు వస్తాయని వివరించారు. మిగతావారు కూడా నిరుత్సా హ పడకూడదని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా మీసేవాలో ధరఖాస్తు చేసు కుంటే మంజూరీ అవుతుందని వివరించారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాల ద్వారా రూ, లక్షా 116 అందజేయడంవల్ల నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల సమయంలో బరోసానివ్వడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టని పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికి అందేలా చూడాలని ప్రజా ప్రతి నిధులకు సూచిం చారు. ప్రజల తాగు. సాగునీటికోసం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతులకు



పూడూరు మండలంపెద్ద ఉమ్మెంతాల్‌లో లబ్దిదారులకు ఆసరాపించిన్ ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, ఎంపిపి మల్లేశం, తదితరులు

రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలను అమలు పరుచడం గర్వించదగ్గ విషయ మన్నారు. పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మేఘమాల గుప్తా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచులు శ్రీధర్ గుప్తా, మల్లిక, జయమ్మలు, ఎంపిటిసి నాగమణి, మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, ఎంపిడిఓ ఉమాదేవి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మండల టిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అజీముద్దీన్, రాంరెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, ఎం రాచెంద్రారెడ్డి, ముక్కంటి, లక్కం సత్యనారాయణ, అమీర్ అలీ, వినయ్‌రెడ్డి, ధను, బండల విఠలయ్య, పలు గ్రామాల పంచాయతీ కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 28న శ్రీనిరంజన మఠం పీఠాధిపతులుగా సిద్దలింగ మహాస్వామి పట్టాభిషేకం

### -అత్యంత వైభవంగా నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్



**కొడంగల్, ఆగష్టు 24, ప్రభాతవార్త:**
కొడంగల్ పట్టణంలోని అత్యంత పురాతనమైన శ్రీనిరంజన మఠం పీఠాధి పతులుగా పూజ్య శ్రీమాన్‌జగద్గురు డాక్టర్ సిద్దిలింగ మహాస్వామి వారికి 28వ తీదీన ఆదివారం పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సభ్యులు తెలిపారు. కర్ణాటక ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని 770 మఠాలకు కొడంటల్ శ్రీ నిరంజన మఠం పూజ్య మఠమని అత్యంత వైభవంగా నిర్వహించనున్న జగద్గురు పట్టాభిషేక కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని తెలిపా రు. కర్ణాటకలోని శ్రీజగద్గురువు త్రీస వీరమాత మహాసంస్థాన్ హుబ్లీ, బృలతాపురి నున్యసింహాసనాదీశ్వర శ్రీమాన్ మహారాజా నిరంజన జగద్గురువులు డాక్టర్ గురుసిద్ద రాజయోగీంద్ర మహాస్వామిల ఆధ్వర్యంలో వివిధ మఠాలకు చెందిన పీఠాధిపతుల నేతృత్వంలో కొడంగల్ జగద్గురు పట్టాభిషేక కార్యక్రమం జరుగు తుందని తెలిపారు. 27,28 వ తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందా లని తెలిపారు. 27వ తేదీన వివిధ మఠాలకు చెందిన భక్తులతో భజన కార్యక్ర మాలు, 28వ తేదీన శ్రీనిరంజన మఠంలో శ్రావణమాసం ముగింపు వేడుకలు అనంతరం శ్రీనిరంజన మఠం పీఠాధిపతుల పట్టాభిషేకం జరుగుతుందని, వీరశైవ లింగాయత్ సభ్యులు, భక్తులు పాల్గొని తరించాలన్నారు. జగద్గురువుల ప్రవచ నాలు, విశేష పూజా కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు బాలప్రకాష్, గంతల సంఘమేశ్వర్, నాగరాజు తది తరులు ఉన్నారు.

## కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి : చంద్రారెడ్డి

**శంషాబాద్ ఆగస్టు24, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రారం భోత్సవం సందర్భంగా గురువారం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాల ని శంషాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి పిలుపునిచ్చా రు. పార్టీ సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్ మోహన్ నాయక్ , మండల సర్పం చ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు మీడియా సెల్ అధ్యక్షుడు నీళ్ల శ్రీధర్ గౌడ్, మాల కృష్ణతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా తీసుకుని కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత వాటికి నూతన కార్యాలయ భవనాలను నిర్మిస్తూ అభివృద్ధి పథంలో నడుపుతున్నదని గురువారం జరిగే రం గారె డ్డి జిల్లా కలెక్టరేట్ నూతన కార్యాలయ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్నారని తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడానికి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరా వాలని సూచించారు. మధ్యాహ్నం12 గంటలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నేతృత్వం లో శంషాబాద్ నుండి ఊరేగింపుగా బయలుదేరాలని చంద్రారెడ్డి సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

## విఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలి: టిడిపి



ఘట్‌కేసర్‌లో విఆర్ఏల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** విఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్య లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ తహశీల్ కార్యాలయం ఆవరణలో విఆర్ఏలు చేపట్టిన నిరవధికసమ్మె బుధవారంతో 31వ రోజుకు చేరింది. ఈసందర్భంగా టిడిపి నాయకులు చేరుకొని విఆర్ఏలతో పాటు దీక్షలో కూర్చుని సంఘీభావం తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నాయకు లు, విఆర్ఏలు డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. గత నెలరోజు లుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్ప ందించకుండా మొండిగా వ్యవహరిం చడం సరికాదని వెంటనే విఆర్ఏల జేఏసీ నేతలతో చర్చలు జరిపి సమ స్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి నాయకులు కంట్లం చెన్నప్ప, టి. మహేశ్‌బాబు, పాటి సురేందర్‌రెడ్డి, శిష్టా సూర్యనారాయ ణరావు, వేణుగోపాల్, మద్ది రాముగౌడ్, గుర్జకు ంగ చంద్రయ్య, విఆర్ఏల అధ్యక్షులు ఈగ కృష్ణ, విజయలక్ష్మి, సత్యానంద్, ప్రభాకర్, శివ, కె. నర్సిం హ్మ, ఎం. నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### - పార్టీ జిల్లా కన్వీనర్ విజయలక్ష్మిపండిత్



గోడపత్రిక పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

**తాండూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
భారత కమ్యూనిష్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర మూడవ మహాసభలను విజయ వంతం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు, వికారాబాద్ జిల్లా కన్వీనర్ విజలక్ష్మిపండిత్ కోరారు. బుధవారం రాష్ట్ర మహాసభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సెప్టెంబరు 4 నుండి 7వ తేదీ వరకు జరిగే సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవం తం చేయాలని కోరారు. తాండూరుతో పాటు వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి సమస్యల సాధన కోసం ఎల్లవేళల ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, తాండూరు పట్టణ కార్యదర్శి మునీర్ అహ్మద్, బీసీ సంఘం జిల్లా నాయకులు శేఖర్‌గౌడ్, ఏఐటియుసి జిల్లా నాయకులు దస్తప్ప, రాజేం దర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నసీమా బేగం, యువజన సం ఘం నాయకులు ఇమ్రాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత



సీఎం సహాయ నిధి చెక్కును అందిస్తున్న ఎంపీపీ

**షాద్‌నగర్, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :**
కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్ పేట గ్రామానికి చెందిన సత్యనారాయణకు కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ రెండు లక్షల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడు తూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఆపద సమయంలో ఎంత గానో ఉపయోగపడుతుందని, నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సహాయం అందేలా మన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార ఎంతో మంది లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుని కుటుంబ సభ్యులు, టీఆర్ ఎస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఆర్గానిక్ వస్తువులపై అవగాహన



**బషీరాబాద్, ఆగష్టు 24, ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండలం కోత్లాపూర్ సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం నాడు కోత్లాపూర్ గ్రామంలో ఆర్గానిక్ వస్తువుల వాడకం వల్ల కలిగే ప్రయోజ నాల గురించి ఆర్గానిక్ వస్తువుల విక్రయదారుడు సత్యనారాయణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆర్గానిక్ వస్తువులు వాడటం వల్ల ఆరోగ్యంగ ఉండగలమని అన్నారు. నిత్యావసర వస్తువులు సైతం కల్తీ లేనివని అన్నారు. రైతులకు మంచి పంట దిగుబడిని ఇచ్చే ఎరువులు సైతం ఆర్గానిక్‌లో ఉన్నాయని వాటిని వాడుకోవాలని రైతు లకు గ్రామస్థులకు సూచించారు. ఆర్గానిక్ వస్తువులు కావల్సినవారు 73964 89966, 9701410241 ఈ కింది నంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## నిరంకుశ, రాచరిక పాలన అంతం కావాలి: ఎంపిపి

**ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో నిరంకుశ, నియంతృత్వ పాలన సాగుతుందని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షు లు-ఎంపీ బండి సంజయ్‌కుమార్ బుధవారం నిర్వహించిన నిరసనదీక్షలో ఆయన పాల్గొని వచ్చారు. బండి సంజయ్ నిర్వహిస్తున్న ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజల నుంచి వస్తున్న ఆధరణను చూసి జీర్ణించుకోలేక రాష్ట్ర ప్రభు త్వం అక్రమంగా అరెస్టులు చేయడం నిర్బంధించడం చేస్తుందని ఆరోపిం చారు. సీఎం కేసీఆర్ కుటుంబసభ్యులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతి, కుంభకోణాలకు పాల్పడుతున్నారని, సీఎం నిరంకుశ పాలన సాగిస్తూ ప్రజ లను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం కూతురు ఎమ్మెల్సీ కవిత దిల్లీ మద్యం స్కాంలో ఉండటం తెలంగాణ మహిళలకు అవమానకరంగా మారిందని తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనకు వ్యతిరేకంగా బిజెపిని గెలి పించేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈట ల రాజేందర్ తండ్రి మల్లయ్య (104) మృతిచెందగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఈటలను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.



బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు బండి సంజయ్ నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి